# వైద్య శాఖలో త్వరలో 12 వేల ఉద్యోగాల భర్తీ

- కరీంనగర్‌లో కొత్త ఆస్పత్రి నిర్మిస్తాం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్



మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్: వైద్య శాఖలో ఖాళీగా ఉన్న 12 వేల ఉద్యోగాలను త్వరలో భర్తీ చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఆదివారం ఆయన కరీంనగర్ జిల్లాపరిషత్ సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో మూడు, నాలుగు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 700 పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజలు వ్యాధులబారిన పడినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులను పెంచుతున్నామని, ఉన్న ఆస్పత్రుల్లో కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అన్ని ఆస్పత్రుల్లో వంద శాతం డాక్టర్లు, సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు నిరంతరం సేవలందించేది వైద్య శాఖ అని, మెరుగైన వైద్యంతోనే ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించేలా సేవలందిస్తామని చెప్పారు. త్వరలో కరీంనగర్‌లో కొత్త ఆస్పత్రి నిర్మిస్తామని ఈటల తెలిపారు.

RK Tutorial

Scanned by CamScanner